

# మనం విశాఖపట్నం

అనకాపల్లి, అల్లూరి, శ్రీకాకుళం, విజయనగరం, మన్యం

ఆదివారం | 29 | సెప్టెంబర్ | 2024 పేజీలు: 9


# రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

## జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం బ్యూరో):– జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శని వారం అనకాపల్లి కలెక్టరేట్లోని సమావేశ హాల్లో జిల్లాస్థాయి రోడ్ సేఫ్టీ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలన్నారు. బ్లాక్ స్పాట్లలో లైటింగ్, బోర్డ్, సిగ్నల్ లాంటివి ఏర్పాటు చేయడం జరిగిందని ఇంకను ఎక్కడైనా చేయవలసిన అవసరముంటే ఇందుకోసం ప్రతిపాదనలు పంపించాలన్నారు. ప్రమాదాలు జరిగే చోట ఇక్కడ ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని తెలపాలని, సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. సీసీ కెమెరాలు పని చేసేలా చర్యలు తీసుకోవాలని, దాని ఫీడ్ పోలీస్ కి అవసరం అయినప్పుడు ఇవ్వాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు.

నేషనల్ హైవేఅధికారులు , ట్రాన్స్పోర్ట్ అధికారులు మరియు ఆర్ అండ్ బి అధికారులతో కలిసి లంకెలపాలెం, నక్కపల్లి జంక్షన్ లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేయమని ఆదేశించారు. జిల్లా రవాణా అధికారి మనోహర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను ఎక్కువ జరుగుతున్న రోడ్లను జాయింట్ ఇన్స్పెక్షన్ చేసి నివేదిక అందిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా రవాణా అధికారి మనోహర్, పి డి ఆర్ డి ఏ సచిదేవి, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీధర్, పోలీస్ డిపార్ట్మెంట్, నేషనల్ హైవే అధికారులు పాల్గొన్నారు.



# టెట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు పరీక్షలు**

**జిల్లాలో హాజరుకానున్న 60,574 మంది అభ్యర్థులు**

**జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్**



విశాఖపట్నం సెప్టెంబరు 29మనం న్యూస్ : జిల్లాలో వచ్చే నెల 3వ తేదీ నుంచి జరగనున్న టెట్ పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. ఏపీ టెట్ పరీక్ష నిర్వహణ ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమన్వయ సమావేశాన్ని కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో అక్టోబర్ 3 నుంచి 21వ తేదీ వరకు టెట్ ( కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ ) పరీక్షలు జరుగనున్నాయని తెలిపారు. జిల్లాలోని 7 కేంద్రాలతో పాటు అనకాపల్లి జిల్లాలోని 1 కేంద్రం వెరసి 8 కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని ..మిగతా 2లో

# ఏజెన్సీలో జ్వరాలు

**ఒక్క నెలలోనే ఒకే ఇంట్లో ముగ్గురు మరణం**

**వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆవేదన**



పెదబయలు సెప్టెంబర్ 28మనం న్యూస్ : అల్లూరి జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో పలు మండలాల్లో గిరిజనులు జ్వరాలతో బాధపడుతున్నారు. ప్రతి సంవత్సరం వర్షాకాలంలో విజృంభించే జ్వరాలతో ఈసారి కూడా మండలాల్లో పలు గ్రామాల్లో గిరిజనులు మంచానపడ్డారు. కొన్ని గ్రామాల్లో సమయానికి వైద్య సదుపాయం అందక గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. ఇప్పటికే పలు మండలాల్లో గిరిజనులు తీవ్ర అస్వస్థతకు గురై మంచానపడ్డారు. ఇక్కడ ఉన్న తాగునీటి పరిస్థితులు, ఆహారపు అలవాట్లే కారణంగా పలువురు చెబుతున్నప్పటికీ వాస్తవానికి ప్రభుత్వం సరైన చర్యలు చేపడితే అభివృద్ధికి నోచుకోగలదని పలువురు చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం అయినప్పటికీ ఇక్కడ కొన్ని ప్రాంతాల్లో గిరిజనం తాగు నీటికి కటకట లాడుతున్నారు. దాంతో వాగులు గెడ్డలను ఆశ్రయించి తాగునీటిని గ్రామాలకు తెచ్చుకుంటున్నారు. వీటిని తాగి జ్వరాలు పాలవుతున్నారు.

### జ్వరాలతో గిరిజనులు మృత్యువాత

పెదబయలు మండలం గుల్లేలు పంచాయితీ కించరు గ్రామానికి చెందిన వండలం బొజ్జన్న ఈనెల మొదటి వారంలోనే జ్వరం తో మృత్యువాత పడ్డారు. తర్వాత అదే కుటుంబానికి చెందిన వండల%శీ% చంటిబాబు అనే 3 నెలలు కుమారుడు మరణించడం, ఈనెల చివరిలో వండలం మచ్చమ్మ వృద్ధురాలు జ్వరంతోనే చనిపోయారని చెప్తున్నారు. ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు వ్యక్తులు మరణించడంతో గ్రామస్తులు తీవ్రమైన దిగ్భ్రాంతి కి లోనయ్యారు. ఈ సందర్భంగా వండలం, కొండబాబు మాట్లాడుతూ ఇటీవల గ్రామంలో రెండు వారాలుగ ఏకధాటిగా వర్షం కురవడంతో వైరల్ జ్వరాలు మొదలయ్యాయని అన్నారు, వైద్య సిబ్బంది రాకపోవడంతోనే మరణాలు మొదలయ్యాయని, తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే వైద్య శిబిరం ఏర్పాటు చేసి ప్రజలు ప్రాణాలను కాపాడాలని, గ్రామస్తులు బూడిదె రమేష్ బూడిదె బాలరాజు కోటేశ్వరరావు దేముడ్లు నీలకంఠం తదితరులు డిమాండ్ చేస్తున్నారు.



6

# వర్షాకాలంలో కూడా త్రాగు నీటికి కటకట

**గెడ్డల్లో నీరు తాగి అనారోగ్యం పాలు**

**కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు**

# టెట్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి...

అన్నారు. ఈ కేంద్రాలకు ప్రత్యేక అధికారులను, స్క్వాడ్ బృందాలను నియమించినట్లు చెప్పారు. ప్రతి రోజు ఉదయం 9.30 నుంచి 12.00 గం.ల వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.00 గం.ల వరకు రెండు షిఫ్టుల్లో పరీక్షలు జరుగుతాయని కలెక్టర్ తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలో 60,574 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని, ఈ నెల 22 నుంచి హాల్ టికెట్లు డౌన్లోడ్ అవుతున్నాయని కలెక్టర్ వివరించారు. అభ్యర్థులను క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించాలని అధికారులను ఆదేశించారు. ఫోటో లేని హాల్ టికెట్ తో వచ్చే అభ్యర్థులను తమ ఫోటోతో కూడిన గుర్తింపు కార్డును, లేటెస్ట్ ఫోటోను పరిశీలించి కేంద్రంలోకి అనుమతించాలని అన్నారు. పరీక్షలకు బాలింతలు, దివ్యాంగులు హాజరయ్యే అవకాశం ఉన్నందున, వారికోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థులు పరీక్ష సమయం కంటే అరగంట ముందుగా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని, ఇందుకోసం ఆర్టిసి బస్సు సదుపాయాలను ఉదయం 7గం.ల నుంచే అందుబాటులో ఉంచాలని స్పష్టం చేశారు. పరీక్షలు జరిగే రోజుల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని ఎపిఈపిడిసిఎల్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఎఎన్ఎమ్ లను తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలమి డిఎంహెచ్ఓను ఆదేశించారు. త్రాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉంచాలని సంబంధిత కేంద్రాల అధికారులను ఆదేశించారు. ప్రతి కేంద్రం వద్ద 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, తగిన పోలీస్ బందోబస్తును ఏర్పాటుచేయాలని పోలీస్ అధికారులను కోరారు. దివ్యాంగుల కొరకు స్క్రైబ్స్ ను బయటి నుంచి అనుమతించరని, గుర్తించిన స్క్రైబ్స్ ను విద్యా శాఖ ఏర్పాటుచేస్తుందని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన దివ్యాంగులు కొరకు పరీక్ష సమయానికి అదనంగా 50 ని.ల సమయం కేటాయించాలని అన్నారు. పరీక్షల నిర్వహణలో అనుమానాల నివృత్తి కోసం ఉదయం 7.30గంల నుంచి రాత్రి 7.00గం.ల వరకు కమాండ్ కంట్రోల్ రూమ్ పనిచేస్తుందని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు . ఈ పరీక్షలకు ఎలాంటి లోపాలు తలెత్తకుండా పారదర్శకంగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖాధికారి ఎల్. చంద్రకళ, సమగ్రశిక్ష ఏపీసీ బి.శ్రీనివాసరావు, డిఎంహెచ్ఓ డా. పి.జగన్నాధరావు,వివిధ శాఖల అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: మండలంలోని వేములవలస పంచాయతీ ఉప సర్పంచ్, టిడిపి యువ నాయకుడు కోరాడ నవీన్ జ్ఞానేశ్వర్ జన్మదినోత్సవ వేడుకలు శనివారం పలుచోట్ల ఘనంగా జరిగాయి. వేములవలస లో గల ఎంపీపీ పాఠశాలల్లో చిన్నారులు కేక్ కట్ చేసి ఉపాధ్యాయుల సమక్షంలో సంబరాలు జరుపుకున్నారు. అదేవిధంగా విశాఖ జిల్లా ఏజెన్సీ ప్రాంతమైన అనంతగిరిలో గిరిజన బాలలకు భోజనం స్వీట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నవీన్ జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ తన జన్మదినోత్సవానికి ఏర్పాట్లు చేసేందుకు ముందుకు వచ్చిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జన్మదినోత్సవం రోజున ఏదో మంచి పని చేయాలనే తపన నెరవేరిందని అన్నారు. స్వచ్ఛందంగా గాని రాజకీయపరంగా గాని తన శక్తి మేరకు సేవలందిస్తానన్నారు. ప్రజల ఆశీర్వాదమే తనకు శ్రీరామరక్షగా పేర్కొన్నారు. తన జన్మదినోత్సవ వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులకు వైద్య పరీక్షలు

### సేవలందించిన తులసిపాక పీహెచ్సీ సిబ్బంది



చింతూరు మనం న్యూస్ సెప్టెంబర్ 28: చింతూరు మండలంలోని తులసిపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఎస్. ఉదయ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్రంపేట కస్తూరిబాయి స్కూల్లో వైద్య సిబ్బంది హెల్త్ క్యాంపును నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి, అనీమియా రక్త పరీక్షలు చేయడం జరిగింది. అనీమియా ఉన్నవారికి సంబంధిత మందులు ఉచితంగా అందజేసారు. జ్వరంతో బాధపడుతున్న విద్యార్థులను పరీక్షించి అత్యవసరం అనుకున్నవారికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. తీవ్రమైన జ్వరంతో ఉన్న విద్యార్థులను చింతూరు ఏరియా హాస్పిటల్‌కు రిఫర్ చేశారు.

ఈ సందర్భంలో డాక్టర్ ఉదయ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, పిల్లలు ఆరోగ్యంగా ఉండేందుకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. చేతులు శుభ్రంగా ఉంచుకోవడం, ఎలర్జీ ఉన్నవారు ఇతరుల దుస్తులు, దుప్పట్లు, టవళ్లు వాడకుండా ఉండాలని సూచించారు. గొంతు నొప్పి మరియు వాపుతో బాధపడుతున్న విద్యార్థులు ఉప్పు కలిపిన వేడి నీటితో పుక్కిలించుకోవాలని తెలిపారు. వైద్య శిబిరంలో విద్యార్థుల కంటికి సంబంధించిన ఆప్తాల్మిక్ స్క్రీనింగ్ కూడా జరిగింది. ఈ కార్యక్రమంలో ఎం.పి.హెచ్.ఎస్.ఓ సిహెచ్. వెంకటేశ్వరరావు, హెచ్.వి. పి.సరోజినీ, గంగరాజు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.



## జిల్లా వైద్యాధికారి జమాల్ భాష ఆధ్వర్యంలో వైద్యశిబిరం

### విద్యార్థులకు ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన

అనంతగిరిసెప్టెంబర్28(మనంన్యూస్): జెడ్పీటిసి గంగరాజు చొరవతో అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్యాధికారి డా,జమల్ భాషా ఆధ్వర్యంలో టోకూరు గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వైద్యశిభిరం ఏర్పాటుచేసి అరకు ఏరియా ఆసుపత్రి డా,హరి, అనంతగిరి పి.హెచ్.సి డా జ్ఞానేశ్వరిలతో పాఠశాల విద్యార్థులకు వైద్యపరీక్ష నిర్వహించి మెరుగైన వైద్యం అందించారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్యాధికారి డా,జమల్ భాషా విద్యార్థినిలకు మనోధైర్యం కల్పిస్తూ దైర్యం ఇచ్చారు,జ్వరాల తీవ్రత తగ్గేదాక తరుచుగా వైద్యశిభిరం నిర్వహిస్తున్నట్టు తెలిపారు పరిశుభ్రతతో పాటు పరిసర పరిశుభ్రత జాగ్రత్తలు తీసుకుంటు వేడి నీరు త్రాగుతూ కొని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థినిలు లేచి మాకు ఎ.ఎన్.ఎమ్.కావలని కోరారు.

ప్రజాప్రతినిధులు జోక్యం చేసుకొని జ్వరాల తీవ్రత తగ్గేదాక అనంతగిరి పి.హెచ్.సి.టోకురు పంచాయితీ ఎ.ఎన్.ఎమ్.పాఠశాలలో అందుబాటులో ఉండాలని వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లారు ఈ కార్యక్రమంలో టోకురు సర్పంచ్ కిల్లో మొస్య, సూపర్ ఎంపిటిసి సారదొన్ను, వైస్ సర్పంచ్ గెమ్మెలనర్సన్న, వార్డు సభ్యులు గుజ్జెలగురుమూర్తి ప్రధానోపాధ్యాయులు స్వరూపరాణి, నాగేశ్వరరావు ఆర్ సూర్య కాంతం, శైలజా, శాంతికుమారి, ఉమా మహేశ్వరి ఉపాధ్యాయులు ఉన్నారు

## మహోన్నత విప్లవ కారుడు భగత్ సింగ్

### టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు



భీమునిపట్నం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: స్వాతంత్ర్య సమరయోధుడు భగత్ సింగ్ 117 వ జయంతి సందర్భంగా భీమిలి జోన్ 3వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన వార్డు టీడీపీ అధ్యక్షులు గంటా నూకరాజు మాట్లాడుతూ భారతదేశ ఔనత్యాన్ని దెబ్బతీసేవిధంగా ఆంగ్లేయుల పాలన సాగుతున్న రోజుల్లో వారిపై తిరుగుబాటు చేసి బ్రిటిష్ స్థావరాలను కొల్లగొట్టారని అన్నారు. అతి చిన్న వయస్సులోనే ఒంటినిండా విప్లవ బావాలు అందిపుచ్చుకున్న మహోన్నత విప్లవకారుడు భగత్ సింగ్ అని అన్నారు. కేవలం 23 ఏళ్ల అతి చిన్న వయస్సు లోనే బ్రిటిష్ వారి చేతిలో ఉరి తియ్యబడ్డ విప్లవ యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. భీమిలి యువ భారత్ కన్వీనర్ సంకురుభుక్త జోగారావు ఆధ్వర్యంలో భగత్ సింగ్ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, సంకురుభుక్త జోగారావు, అప్పికొండ నూకరాజు, గండిబోయిన పోలిరాజు, బొడ్డు రమేష్, వియ్యపు పోతురాజు, కాసరపు ఎల్లాజీ, జలగడుగుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గుర్రం జాషువా జయంతి వేడుకలు

నక్కపల్లి సెప్టెంబర్ 28 మనం న్యూస్‌బీ– మండలం లోని పెదబోదుగల్లం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నవయుగ కవి చక్రవర్తి గుర్రం జాషువా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ముందుగా ప్రధానోపాధ్యాయులు చోడిశెట్టి సత్యనారాయణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ జాషువా చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి తెలుగు సాహిత్యంలో జాషువా చేసిన కృషిని వివరించారు.జాషువా సామాజిక దృక్పథంతో రచనలు చేశారన్నారు.తెలుగు ఉపాధ్యాయుడు ఎస్.వి.ఎస్.ఆచార్యులు మాట్లాడుతూ సమాజంలో మూఢాచారాలపై తన రచనల ద్వారా నిరసించి చైతన్యం కలిగించిన గొప్ప దార్శనిక కవి జాషువా అన్నారు.తెలుగు సాహితీ లోకంలో ఆయనొక దిగ్గజ కవి అన్నారు.ఆయనకున్న తన అపారమైన జ్ఞానంతో చేసిన రచనలు నేడు సామాజిక జీవనంలో అందరికీ ఆదర్శనీయంగా నిలిచాయన్నారు.ఆయన రాసిన గబ్బిలం ప్రజల్లో విశేషాదరణ పొందిందన్నారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు ఎస్.ఫల్గుణరావు, ఎ.వి.ఎల్.ఎన్.ఎన్.కుమారి, చిన్నారావు, శ్రీదేవి, రమేష్ బాబు తదితరులు జాషువా చేసిన సేవలను విద్యార్థులకు వివరించారు.



# నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక రూపకల్పన

**దక్షిణ నియోజకవర్గంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం పూర్తి**
**హాజరైన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్**
**ఎన్నికల ప్రతి వాగ్దానాన్ని నెరవేరుస్తానని హామీ**



విశాఖపట్నం సెప్టెంబర్ 27 మనం న్యూస్: జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు ,సౌత్ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ 36 వార్డు, 37 వార్డు, 38వ వార్డు, 39 వ వార్డులలో జరిగిన "ఇది మంచి ప్రభుత్వం " కార్యక్రమంలో పాల్గొన్నారు. 36, 37 వార్డుల ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం అంబేద్కర్ కళ్యాణ మండపంలో , 38 వార్డ్ ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం విశ్వ బ్రహ్మణ కళ్యాణ మండపంలో, 39 వార్డ్ ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమం మత్స్యకార కళ్యాణ మండపం లో జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు 100 రోజుల కూటమి పాలన లో జరిగిన లబ్ధి గురించి వివరించారు. దక్షిణ నియోజకవర్గం లో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేస్తానని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను తూ.చ తప్పకుండా పాటిస్తానిని హామీ ఇచ్చారు. ఇది ప్రజా ప్రభుత్వం అని, ప్రజలే పాలకులనీ తెలిపారు. నియోజకవర్గం లో అన్ని వార్డ్ లలో ఇది మంచి ప్రభుత్వ కార్యమాలను



నిర్వహించామని అన్నారు. రానున్న రోజులలో ప్రతి సమస్యను నెరవేర్చుటకు మీ ముందుకు వస్తానని అన్నారు. కార్యక్రమంలో టిడిపి సౌత్ ఇన్చార్జి సుధాకర్, జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ , ఆయా అవార్డుల కార్పొరేటర్లు, కూటమి వార్డు అధ్యక్షులు , వివిధ హెూదాలలో ఉన్న కూటమి నేతలు, జోనల్ కమిషనర్ నాయుడు, ఎపిడి పుణ్యవతి, అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ ప్రారంభం

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు, పురపాలకశాఖ మంత్రి పి. నారాయణ సూచనలతో మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ శాసనసభ్యులు సిహెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరిగింది.

జివిఎంసీ జోన్-4 జోనల్ ఆఫీస్ పరిధిలో స్వయం సహాయక సంఘ సభ్యులు ద్వారా మెప్మా అర్బన్ మార్కెట్ స్టాల్స్ నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమములో జోన్-4 పరిధిలో గల స్వయం సహాయక సంఘాల సభ్యులు ద్వారా పలురకాల వ్యాపార స్టాల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమములో జోనల్ కమీషనర్ ఎం మల్లయ్య నాయుడు, ఏపిడి కె.వి పుణ్యవతి, సి ఓ లు, రాష్ట్ర తెలుగు దేశం పార్టీ సౌత్ ఇన్చార్జి సీతం రాజు సుధాకర్ 28, 39 వార్డుల కూటమి ప్రభుత్వ నాయకులు, ఆర్పీలు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కు నివాళులు

37 వ వార్డు జబర్ తోటలో స్థానిక యువకులు పార్టీ శ్రేణులతో కలిసి సర్దార్ భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమంలో..

పూర్ణ మార్కెట్ లో వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీ పాల్గొని, అన్నదాన కౌంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా కాసేపు భక్తులకు అన్న ప్రసాదం వడ్డించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.



# విద్యార్థులకు మండల స్థాయి పోటీలు

భీమునిపట్నం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: స్థానిక పొట్టి శ్రీరాములు మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖాధికారుణులు ఎం. శివరాణి, ఏ. జయప్రద ల ఆధ్వర్యంలో స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 వకృత్వ, వ్యాసరచన పోటీలు నిర్వహించబడ్డాయి. మండలంలో పాఠశాలల సముదాయ పోటీలలో విజేతలకు మండల స్థాయిలో ఈ పోటీలు నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలల విద్యార్డులు పాల్గొన్నారు. వకృత్వ పోటీలలో ప్రథమ స్థానంలో డెక్క.దీప్తి 8వ తరగతి (కె.జి.బి.వి), ద్వితీయ స్థానంలో పి.మేఘన 8వ తరగతి , (మున్సిపల్ ఉన్నత పాఠశాల, భీమిలి), వ్యాసరచన పోటీలలో ప్రథమ స్థానంలో జి. మహేశ్వరి, పదవ తరగతి (ఏ.పీ.ఆర్.ఎస్), ద్వితీయ స్థానంలో బి. తామేశ్వర్, 9వ తరగతి (జి.వి.ఎం.సి ఉన్నత పాఠశాల రాయపాలెం), తృతీయ స్థానంలో జి. దినేష్ 9వ తరగతి (జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల) డిబేట్ పోటీలలో ప్రథమ స్థానంలో జె.వి. ఎస్. ప్రీతి, పి. సుస్మిత ప్రియాంక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల (చిట్టివలస) విజేతలుగా గెలుపొందారు. న్యాయ నిర్ణీతలుగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మజ్జిపేట ఉపాధ్యాయుడు వి. బాలాజీ వ్యవహరించారు.

# భోజనశాలకు నిధులు మంజూరైన వరండాలోనే తిండి తిప్పలు



డుంబ్రిగూడ సెప్టెంబర్ 28 మనం న్యూస్:- కిల్లోగుడ గిరిజన ఆశ్రమ బాలుర పాఠశాల వసతి గృహంలో విద్యార్థులు వసతి గదుల లోపల, వరండాల్లో భోజనాలు చేస్తున్నారు. ఈ పాఠశాలలో ప్రత్యేకంగా విద్యార్థులకు భోజనాలు చేయడానికి భోజన శాల ఏర్పాటు చేయలేదు. అయితే ఇక్కడ భోజన శాల ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం గతంలో నిధులు మంజూరు చేసినప్పటికీ ఇప్పటివరకు ఎటువంటి నిర్మాణ పనులు ప్రారంభించలేదు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వసతి గదుల్లో, వరండల్లో భోజనాలు చేయడానికి సౌకర్యాలను కల్పిస్తున్నారు. దీంతోపాటు విద్యార్థులు భోజనాలు చేసే వరకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకుగాను ఆ పాఠశాల ఉపాధ్యాయులను అందుబాటులో ఉండే విధంగా%ఎ%ప్రధాన ఉపాధ్యాయులు చొరవ తీసుకుంటున్నారు. తక్షణమే అధికారులు స్పందించి ఆ పాఠశాలలో విద్యార్థుల భోజన సౌకర్యాలకు ఉపయోగపడే విధంగా ప్రత్యేక బోజన శాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# అక్టోబర్ 14 నుండి వెంకటేశ్వర స్వామి తృతీయ తిరు పవిత్రోత్సవాలు



భీమునిపట్నం, సెప్టెంబర్ 28, మనం న్యూస్: భీమిలి లో వేంచేసియున్న శ్రీ ఐశ్వర్య వేంకటేశ్వర స్వామి దివ్య క్షేత్రంలో అక్టోబర్ 14 నుండి 17 వరకు ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి తృతీయ తిరు పవిత్రోత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ట్రస్టిస్ కలిగొట్ల కుటుంబ సభ్యులు తెలియచేసారు. ఈ సందర్భంగా శనివారం ఆలయ ప్రాంగణం లో స్వామి వారి తృతీయ తిరు పవిత్రోత్సవాలకు సంబంధించి ఆహ్వాన పత్రిక ను ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల భానోజిరావు, కలిగొట్ల శ్రీనివాసరావు, ఉసిరికల తాతాజీ లు ఆవిష్కరించారు. ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, పవన్ విష్ణు, హరనాథ్ రెడ్డి, సాయి పాల్గొన్నారు.

# సెప్టెంబరు 30 లోగా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించండి

**జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్**

విశాఖపట్నం సెప్టెంబర్ 28 మనం న్యూస్: 2024-25 మొదటి అర్థ సంవత్సరంనకు గానూ జీవీఎంసీ కి చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30వ తేదీలోగా చెల్లించాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ ఆదేశాల మేరకు జీవీఎంసీ డిప్యూటీ కమిషనర్ రెవెన్యూ ఎస్.శ్రీనివాస్ శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు. మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో గల ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపు దారులు 2024-25 మొదటి అర్థ సంవత్సరమునకు చెల్లించవలసిన ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను సెప్టెంబర్ 30 తేదీలోగా చెల్లించాలని డిసిఆర్ ఎస్.శ్రీనివాస్ తెలిపారు. అలాగే ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులతో పాటు, నీటి చార్జీలను కూడా సకాలంలో చెల్లించి మహా విశాఖ నగర పాలక సంస్థ అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆయన కోరారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుల బకాయలు, నీటి చార్జీల బకాయిలను బకాయిదారులు వెంటనే చెల్లించి చట్ట ప్రకారం జీవీఎంసీ తీసుకొను చర్యలను నివారింపు చేసుకొనవలసినదిగా డిసిఆర్ తెలిపారు. ఆస్తి,ఖాళీ స్థలాల పన్నుదారులు సకాలంలో పన్నులను చెల్లించని యెడల వడ్డీ భారానికి గురి కాగలరని ఆయన సూచించారు.



# నూతన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లు పీలా, బత్తుల లను సత్కరించిన మళ్ల సురేంద్ర

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి):- అనకాపల్లి గవరపాలెం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నూతనంగా రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ లాగా ఎన్నికైన సందర్భంగా అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్, ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రా స్ట్రక్చర్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ని, అనకాపల్లి పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు ని, తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మళ్ల సురేంద్ర అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా మల్ల సురేంద్ర మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎంతోమంది సీనియర్ నాయకులు, పార్టీ కోసం కృషి చేసిన వారిని, కూటమి ప్రభుత్వం ముందు పార్టీ విజయం కోసం పనిచేసిన వారిని, గుర్తించి నామినేటెడ్ పదవులు వచ్చేలా మీ వంతు కృషి చేయాలని తెలియజేశారు. అనంతరం పీలా గోవింద సత్యనారాయణ, బత్తుల తాతయ్య బాబు, మాట్లాడుతూ కచ్చితంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతి ఒక్కరిని గుర్తించి దశలవారీగా నామినేటెడ్ పదవులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేస్తూ ప్రతి నియోజకవర్గంలో నాయకులు, కార్యకర్తలు, కూటమి పార్టీ నాయకులతో కలిసి మెలిసి పార్టీ నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ మూర్తి, సాయి, భాను చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాము

**మనఇల్లు-మనగౌరవం కార్యక్రమలో సర్పంచ్ మొస్య**



అనంతగిరి సెప్టెంబర్ 28 (మనంన్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలమేరకు మండలంలో 21 గ్రామ సచివాలయం పరిధిలో ఆయా స్థానిక గ్రామపంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం నిర్వహించారు ఇందులో భాగంగ టోకూరు పంచాయతీ లో మన ఇళ్లు మన గౌరవం గ్రామ సభ సర్పంచ్ కిల్లో మొస్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాత కొత్తగా మంజూరైన ఇళ్లకు బిల్లులు చెల్లించాలని ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని ఇప్పటికే చాలా ఆలస్యం అయిందని కాల యాపన చేయకుండా వెంటనే బిల్లులు చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గెమ్మెల నర్చన్న మాజీ సర్పంచ్ సారా దొన్ను వార్డు సభ్యులు గుజ్జెల పద్మ ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివ శంకర్ సచివాలయ సిబ్బంది మాజీ వార్డు సభ్యులు గుజ్జెల గురుమూర్తి సోమన్న అలాగే స్థానిక ప్రజాప్రతినిధులు ఎన్డిఏ కూటమి నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజవంతం చేసారు.

## లంగుపర్తిలో ఉచిత వైద్య శిబిరం

అనంతగిరి సెప్టెంబర్ 28 (మనం న్యూస్): మండలంలోని లంగుపర్తి పంచాయతీలో జై భారత్ నేషనల్ పార్టీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు బద్నాయన చంటిబాబు ఆధ్వర్యంలో హెల్త్ సిటీ విశాఖపట్నం (కేర్ హాస్పిటల్) వారిచే శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమానికి సర్పంచ్ జన్ని సన్యాసిరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.లంగుపర్తి ప్రాథమిక



ఆరోగ్య కేంద్రం డాక్టర్ మంజు భార్గవి ఆధ్వర్యంలో పంచాయతీలో వివిధ రకాల రోగులకు బిపి షుగర్ వెయిటర్ చెకప్ ఈసీజీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసారు కార్యక్రమంలో జల్లి జోసెఫ్ రాజు ఏ ఎస్ ఆర్ పార్టీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది, గ్రామ సచివాలయ సిబ్బంది సొంటారి మహేష్ సంక్షేమ సహాయకులు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ శ్యామ్ గ్రామస్తులుపాల్గొన్నారు.

## మధురవాడ వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# ప్రత్యేక పూజలు

మధురవాడ సెప్టెంబరు 29మనం న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షులు వై.యస్.జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు భీమిలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలు మేరకు జివియంసి 7వ వార్డు మధురవాడ శ్రీనివాసనగర్ సమీపంలో ఉన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.తిరుపతిలో లడ్డూలు కల్తీ జరగనిది జరిగినట్లుగా ప్రచారం చేస్తున్న చంద్రబాబు నాయుడుకు పాప ప్రక్షాళన జరగాలని, ప్రపంచంలోనే అతి ప్రాచుర్యం పొందిన తిరుపతి దేవస్థానం అందులోనూ తిరుపతి లడ్డూకు ఉన్న విశిష్టతను రాజకీయాలు కోసం దుష్ప్రచారం చేస్తున్న వారందరికీ మంచి బుద్ధి ప్రసాదించాలని శ్రీనివాసనగర్ లో శ్రీదేవి భూదేవి ఆలయంలో వైఎస్ఆర్సిపి నాయకులు పూజలు చేసి నిరసన తెలియజేశారు.చంద్రబాబు నాయుడు పాలనపై దృష్టి పెట్టలేని ప్రభుత్వం, ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చక ఇటువంటి చౌకబారిన రాజకీయాలు చేస్తున్నారని అదే పనిగా జగన్మోహన్ రెడ్డి మీద వైయస్సార్సీపి నాయకులు మీద దుష్ప్రచారం చేయడం చాలా విడ్డూరంగా ఉందన్నారు.ఇటువంటి చౌకబారు రాజకీయాలు మానుకొని ప్రజలకి ఇచ్చిన హామీలను




నెరవేర్చాలని చంద్రబాబు నాయుడుకి మంచి బుద్ధి ప్రసాదించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలందరికీ మంచి జరగాలని వైఎస్ఆర్సిపి నాయకులు అందరూ వెంకటేశ్వర స్వామి కోరారు. ఈ కార్యక్రమంలో 7వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నగరాలు సామాజిక వర్గ విభాగం అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావు, 5వ వార్డు వైయస్సార్ కాంగ్రెసు పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అధ్యక్షులు పోతిన హనుమంతురావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లా కృష్ణమూర్తి పాత్రుడు, వంకాయల మారుతి ప్రసాద్, పిల్లా సూరిబాబు, జగుపిల్లి నరేష్, పెంట్రి అప్పన్న, 7వ వార్డు సభ్యులు మహిళా అధ్యక్షురాలు సి.హెచ్.రజని, పసుపులేటి గోపి, పిల్లా వెంకటరమణ, పోతిన సురేష్, పోతిన శేషుబాబు, బెల్లపు పాపారావు, రాజాం శ్రీనివాస నాయుడు, పిల్లా అప్పన్న, శంకర్రావు, పోతిన అచ్చియ్యపాత్రుడు, నాగేశ్వరరావు , పోతిన కనకరావు, పిల్లా సురేష్, వైయస్సార్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తిరుమల లడ్డుపై తప్పుడు ప్రచారం చేయడం అన్యాయం

**పాయకరావుపేట వైస్సార్ సీపీ ఇంచార్జ్ కంబాల జోగులు**

నక్కపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్):- తిరుపతి వెంకన్నబాబు ఆలయంలో లడ్డు లో వాడే నెయ్యిలో కల్తీ జరిగింది అని ముఖ్య మంత్రి చంద్రబాబు ప్రచారం చేయడం అన్యాయం అని పాయకరావుపేట వైస్సార్ సీపీ ఇంచార్జ్ కంబాల జోగులు అన్నారు. ఈ సందర్భంగా శనివారం ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయం లో ఇలాంటి అసత్య ప్రచారం తిప్పి కొట్టాలి అని అలాంటి వారిని భగవంతుడు శిక్షించాలి అని పాయకరావుపేట నియోజకవర్గం నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు సమక్షంలో పూజా కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా కంబాల జోగులు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ, పాయకరావుపేట మండల నాయకులు చిక్కాల రామారావు, యస్. రాయవరం మండల నాయకులు బొలిశెట్టి గోవిందు మాట్లాడుతూ కోట్ల మంది భక్తులు మనోభావాలు దెబ్బ తీసే విదంగా చంద్రబాబు వాక్యలు దుర్మార్గం అని 100 రోజుల్లోనే ఇన్ని అబద్దాలు తో రాజకీయం చేయడమే కాకుండా ఏకంగా భగవంతుడు పేరు కూడా రాజకీయాలు కోసం వాడుకోవాలి అని చూడడం చాలా అన్యాయం అని అన్నారు. జగన్ గతం లోనే కాదు భవిష్యత్తు లో కూడా ఎలాంటి మచ్చ లేకుండా రాజకీయం చేస్తారు అని అలాంటి నాయకున్ని తిరుపతి వెళ్లకుండా ఆపాలి అనుకోవడం అన్యాయం అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాయకరావుపేట నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# భూ నిర్వాసితుల ఆందోళన

నక్కపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్):-నక్కపల్లి మండలం చందనాడ రెవెన్యూలో ప్రభుత్వం వారు ఏపీఐఐసి వారి ద్వారా వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు చందనాడ, తమ్మయ్యపేట, తుమ్మలపేట గ్రామాల్లో జిరాయితి, డి ఫారం, సాగభూములను మరియు నివసిస్తున్న ఇండ్లను సేకరిస్తున్నారు దీని కారణంగా గ్రామ ప్రజలందరూ కూడా తరతరాల జీవనోపాధిని కోల్పోయి తీవ్రంగా నష్టపోతున్నారని అయితే ప్రభుత్వం వారు సెప్టెంబర్ 15, 2010 సంవత్సరం నాటికి 18 సంవత్సరాలు నిండిన వారికి మాత్రమే ఆర్ %డ% ఆర్ ప్యాకెట్ చెల్లిస్తామని గ్రామ సచివాలయంలో నోటీసు ,లబ్ధిదారుల యొక్క లిస్టు పెట్టడం ఈ లిస్టులు చూసి నిర్వాసితులందరూ చాలా తీవ్రంగా ఆందోళన చెందడం, ఆవేదన చెందడం సిపిఎం అప్పలరాజు అన్నారు. ప్రభుత్వాలు పెట్టిన కటాఫ్ డేట్ 15- 9 -2010 మేము ఏమాత్రం అంగీకరించము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాము అని తెలిపారు.నిర్వాసితులందరికీ 2013 భూసేకరణ చట్టం ప్రకారం భూములకు ,చెట్లకు, నిర్మాణాలకు, ఇళ్లకు



పూర్తిస్థాయిలో పరిహారం చెల్లించి మరియు పునరావాసం, పునర్నిర్మాణం పూర్తి చేసి ఎప్పుడైతే భూములు ప్రభుత్వం స్వాధీన చేసుకుంటారు దానినే కటాఫ్ తేదీగా భావించి అప్పటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఇల్లు కోల్పోయిన వారికి 25 లక్షల రూపాయలు, ప్రాజెక్ట్ ఎఫెక్ట్ కుటుంబాల్లో 18 సంవత్సరాలు నిండిన వారికి 15 లక్షల రూపాయలు ప్యాకేజీ చెల్లించి నిర్వాసితులను ఆదుకోవాలని కోరుతూ నక్కపల్లి తహసిల్దారి కి సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం అప్పలరాజు, చందనాడ గ్రామ సర్పంచ్ తల్ల రోహిణి భార్గవ్, తెలుగుదేశం నాయకులు రోకళ్ళ గోవిందు ,పుణ్యమంతుల బాబ్జి ,పి అప్పలరాజు,జీ.సురేష్,వై.శ్రీను, ప్రసాద్, మహేష్ బాబు తదితరులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. దీనిపై స్పందించిన తాసిల్దార్ ఈ విషయాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలియజేశారు.

# ఎంతమంది నాయకులు వచ్చిన రైతులను ఆదుకునే వారు ఎవరూ లేరా?

**అమ్మ చెరుకమ్మ ఎక్కడున్నావు ?**
**రైతుల ఆవేదన**
**ది చోడవరం కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ గోవాడ మహాజనసభ లో ముఖ్యఅతిథిగా అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్**



చోడవరం సెప్టెంబర్ 28(మనం న్యూస్ ):- ది చోడవరం కో ఆపరేటివ్ షుగర్స్ లిమిటెడ్ గోవాడ మహాజనసభ లో రైతులు ప్రసంగిస్తూ రైతు గోలను వినే వాళ్ళు ఎవరూ లేరు రైతు బాధను పట్టించుకోరు. ఇప్పుడు వరకు కూడా పోయిన ఏడాది తోలినా చెరుకు ఇంకా బకాయిలు చెల్లించలేకపోయారు. అలాగే రైతు చనిపోయిన పట్టించుకునే స్థితిలో ఈరోజు లేకపోవడం అనేది బాధాకరమైన విషయం పూర్వం రైతు చనిపోయిన రైతు దగ్గరికి వెళ్లి ఫ్యాక్టరీ యాజమాన్యం 5000 రూపాయలను అందించేది. ఇప్పుడు చనిపోయిన తర్వాత ఆ రైతు కుటుంబానికి అందించవలసిన సొమ్మును కూడా అందించలేని పరిస్థితిలో ఫ్యాక్టరీ యాజమాన్యం నడుచుకుంటుంది. అలాగే పూర్వం ఫ్యాక్టరీ కి వచ్చిన ప్రమాదం లో చనిపోయిన పశువులకి ఎటువంటి ఆర్థిక సహాయం చేయలేని పరిస్థితిలో వుంది అన్నారు. అలాగే టీడీపీ ప్రభుత్వం వచ్చిన వెంటనే 3,500 నుంచి 4000 రూపాయలకు టన్నుకి ఇస్తామన్న మాట ఈ ప్రభుత్వం నిలబెట్టుకోవాలన్నారు. రైతు కష్టం తిన్న అధికారులు ఎవరూ కూడా బాగుపడినట్టు లేదు అని గూనూరు సూర్యనారాయణ అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం జనసేన పార్టీ ఇంచార్జ్ రాజు మాట్లాడుతూ నేను అన్న మాటకు నేను కట్టుబడి ఉంటాను అని నా మాట నిలబెట్టుకుంటానని చెప్పారు. అలాగే మా పార్టీ అధికారంలోకి వచ్చిన నేను అన్న మాటను నిలబెట్టుకుంటానని అన్నమాట నిజమే ఇదే సభలో మరలా చెప్తున్నా నేను టన్నుకు 3500 నుంచి 4000 రూపాయలు ఇప్పిస్తాను అన్నారు. ఈ కార్యక్రమంలో చోడవరం శాసనసభ్యులు కె ఎస్ ఎన్ ఎస్ రాజు మాట్లాడుతూ పోయిన ప్రభుత్వం కన్నా రైతుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా నేను ముందు ఉండి ఫ్యాక్టరీని నడిపిస్తానని అన్నారు అలాగే గోవాడ సుగర్ ఫ్యాక్టరీ కి మరలా పూర్వ వైభవం తీసుకొస్తానని ఇప్పుడు వరకు చనిపోయిన రైతులందరికీ కూడా అగ్రీయేషన్ వచ్చేలా చేస్తానని చెప్పడం జరిగింది. అలాగే కొత్తగా ఫ్యాక్టరీలో కొత్త ప్రాజెక్టును తీసుకొచ్చి ముందుకు నడిపిస్తానని రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ శ్రీ మాట్లాడుతూ మా ప్రభుత్వంలో కోట్ల రూపాయలను రప్పించానని మా ప్రభుత్వంలో ఎటువంటి ఇబ్బందులు కూడా రైతులు ఎవరూ పడలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టర్ వి. సన్యాస్ నాయుడు, హౌసింగ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ తాతయ్య బాబు, జనసేన పార్టీ నాయకులు గూనూరు ముల్లు నాయుడు రైతులు ఫ్యాక్టరీ యాజమాన్యం పాల్గొన్నారు






## ఘనంగా కన్నాయిగూడెం ఎంపీటీసీ వర్ష బాలకృష్ణ సంస్మరణ

**పాల్గొన్న ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు**




ఎటపాక:( సెప్టెంబర్ 28) మనం న్యూస్ :అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం కన్నాయి గూడెం వైయస్సార్సీపి ఎంపీటీసీ వర్షా బాలకృష్ణ సంస్మరణ సభ కన్నాయి గూడెం లోని వారి స్వగృహం నందు శనివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వైఎస్ఆర్సీపి ప్రజా ప్రతినిధులు,నాయకులు,కార్యకర్తలు, ఈ కార్యక్రమంలో పాల్గొని బాలకృష్ణ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా దివంగత వైఎస్ఆర్సీపి ఎంపీటీసీ,వర్షా బాలకృష్ణ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన సంస్మరణ సభలో రెడ్ క్రాస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మెగా బ్లడ్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది. మొదటగా గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంస్మరణ సభకు మండల వైఎస్సార్సీపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు,మరియు స్థానిక ప్రజలు పాల్గొని ప్రియతమ దివంగత ఎంపీటీసీ వర్షా బాలకృష్ణకి ఘనంగా నివాళులర్పించడం జరిగింది.



## గణనాథుని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): శ్రీ గణపతి మహారాజ్ మహోత్సవ సందర్భంగా వెంకుపాలెం గ్రామంలో శనివారం తెలుగుదేశం పార్టీ నాయకులు, శ్రీ సిద్ధి వినాయక సేవా సంఘం సెలబ్రేట్స్ బాయ్స్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుచున్న కార్యక్రమానికి మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ముందుగా వినాయకుడిని దర్శించుకుని ప్రసాదం స్వీకరించారు. అనంతరం భారీ అన్న సమారాధన కార్యక్రమాన్ని నాగ జగదీష్ చేతులు మీదగా ప్రారంభించారు. నాగ జగదీష్ మాట్లాడుతూ ప్రతి ఏటా గణపతి నవరాత్ర మహోత్సవ సందర్భంగా రైతాంగం, యువతీ యువకులు గణపతి ఉత్సవాలు నిర్వహిస్తూ ఈ ప్రాంత ప్రజలకు భారీ ఎత్తున ప్రతి ఏటా అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించడం అన్ని దానాల్లో అన్నదానం గొప్పదని నాగ జగదీష్ అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం ప్రచార కార్యదర్శి కాండ్రేగుల సత్యనారాయణ, వెంకుపాలెం టిడిపి నాయకులు దొడ్డి సూరిబాబు, ఆడారి నారాయణరావు, మల్ల కన్నుమనాయుడు, బొడ్డేడ ఉదయ భాస్కర్, పోలమరశెట్టి అప్పలస్వామి నాయుడు, బుద్ధ శంకర్రావు, దాడి సత్యనారాయణ, ఆడారి గణేష్, సెలబ్రిటీ బాయ్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రమాదకర స్థలంలో సంతను మార్చొద్దు

**శనివారం సంత వర్తకుల ఆందోళన.**

మధురవాడ సెప్టెంబరు 29 మనం న్యూస్ : మధురవాడ లో శనివారం నిర్వహిస్తున్న సంత ను కొమ్మాది కూడలి వద్ద కు వెళ్లాలని సంతవర్తకులపై నిర్భంధం ప్రయోగించడం అన్యాయమని ఆ సంఘం, సిఐటీయు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. సంత తరలింపును ఆపాలని కోరుతూ శనివారం మధురవాడ జోనల్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కొమ్మాది కూడలి నుండి గ్రామీణ ప్రాంతం వరకు ఉన్న బృహత్తర ప్రణాళికా రహదారి పై బారి వాహనాలు తిరగడం వలన సంత అక్కడ ఏర్పాటు చేస్తే తీవ్ర ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. శంతను అక్కడ ఏర్పాటు చేయడం శ్రేయస్కరం కాదని తెలియ జేశారు. ధర్నాకు ముందు మూడు సార్లు జోనల్ కమిషనర్ సింహాచలం,ట్రాఫిక్ సి ఐ కాంతారావు,శాంతి భద్రతల విభాగం ఎస్ ఐ సురేష్, ,ట్రాఫిక్ ఎస్ ఐ లు,టీడీపీ నాయకులు ఎం లక్ష్మణ,వి అప్పలరాజు, చర్చలు జరిపారు. చర్చలు ఫలించక పోవడం తో ధర్నాకు దిగారు. దీనితో జోనల్ కమిషనర్ పి. సింహాచలం కు వినతి పత్రం అందజేశారు. పై అధికారులకు నివేదించి తెలియ జేస్తామని తెలిపారు. సాయంకాలం యదావిధిగా సరుకులు పాడవకుండా యదవిదిగా సంత కొనసాగించారు. ఈ కార్యక్రమంలో సిఐటీయు నాయకులు పి రాజ్ కుమార్,డి అప్పలరాజు,జీ కిరణ్, ఐఎఫ్టీయు నాయకులు ఎం లక్ష్మి,అరుణ,సంత సంఘం నాయకులు టీ అప్పారావు,వెంకట రమణ,బి.రమణ,శంకర్రావు,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్‌కు రూ. 25 లక్షలు

**గంటా కు చెక్ అందించిన ఫిల్మ్ నగర్ సొసైటీ**

విశాఖపట్నం సెప్టెంబరు 29మనం న్యూస్ : విజయవాడ వరద బాధితులకు సాయం చేయడానికి వైజాగ్ ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ముందుకు వచ్చింది. ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ. 25 లక్షల విరాళం ప్రకటించి, ఆ చెక్కును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావుకు అందించారు. అనుకోని విపత్తుకు విజయవాడ తల్లడిల్లిందని, బాధితులను ఆదుకోవడానికి సొసైటి విరాళం ప్రకటించడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 10 రోజుల పాటు వరద ప్రభావిత ప్రాంతాల్లోనే ఉంటూ సాధారణ పరిస్థితి నెలకొల్పారని ప్రశంసించారు. చెక్కును తొందర్లోనే ముఖ్యమంత్రికి అందిస్తానని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి భీమిలి ఇంచార్జీ కోరాడ రాజబాబు, ఫిల్మ్ నగర్ సొసైటీ ప్రతినిధులు కాయల వెంకటరెడ్డి, ఎం.ఎస్.ఎన్. రాజు, భాస్కర్ నాయుడు, కె.శివ బాలాజీ ప్రసాద్, ఎ.ఎల్.ఎన్.రాజు, బి.సురేందర్ రెడ్డి, ఆర్.వి.చంద్రమౌళి ప్రసాద్, బి.ఎన్.వి. మణికంఠ పాల్గొన్నారు.



# బేవరేజిష్ కార్మికులకు ఎగుమతి రేటు పెంచాలి

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): బేవరేజిష్ కార్మికులకు ఎగుమతి రేటు బాక్స్ కి 9 రూపాయలకు పెంచాలని శనివారం ఏపీ బేవరజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ గోడౌన్ వద్ద లోడింగ్ అన్ లోడింగ్ హమాలీల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండలరావు హాజరై మాట్లాడుతూ అక్టోబర్ 1 నుండి నూతన మద్యం పాలసీ రాష్ట్ర ప్రభుత్వం పెడుతుందని, ఎగుమతి కూలి రేట్లు ఒప్పందంగా పూర్తయి రెండు సంవత్సరాల కావస్తుందని పెరుగుతున్న నిత్యవసర వస్తువులు ధరలకు అనుగుణంగా దిగుమతి ఎగుమతి కూల్ రేట్లు పెంచాలని, బాక్స్ ఒక్కింటికి తొమ్మిది రూపాయలు చొప్పున చెల్లించాలని. రాబోయే లైసెన్స్ దారులు చెల్లింపుకి చర్యలు తీసుకోవాలని రెండు సంవత్సరాలగా బాక్స్ ఎగుమతి, దిగుమతి కూలి రేట్లు పెంచకపోవడం వలన కార్మికులు తీవ్రంగా నష్టపోయారని. తక్షణమే దీన్ని అమలకి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బేవరేజ్ హమాలీ యూనియన్ గౌరవ అధ్యక్షులు గంటా .శ్రీరామ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆర్.శంకర్రావు, సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటరమణ, కొండాజి తదితరుల పాల్గొన్నారు.





# మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

## హౌసింగ్ లబ్ధిదారులకు అవగాహన సదస్సులు



నక్కపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం "మన ఇల్లు మన గౌరవం" అనే కార్యక్రమం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు ఇవ్వడం తో,ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం హౌసింగ్ లబ్ధిదారులకు మన ప్రభుత్వం చేసే మంచి పనిని ప్రజలకు తెలియజేయడం మరియు హౌసింగ్ లబ్ధిదారులు వారి యొక్క ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొనుటకు చైతన్య పరచడం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శనివారం నక్కపల్లి మండలంలో 37 లేఔట్లో ఒకే రోజు అవగాహన సదస్సు జరిపించడం జరిగింది మండల స్పెషల్ ఆఫీసర్ ప్రభాకర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి సీతారామరాజు అధ్యక్షతన నక్కపల్లి విలేజ్లో లేఔట్ 3 లో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీ పీ, మండల పార్టీ ప్రెసిడెంట్ కొప్పిశెట్టి వెంకటేష్ మండల నాయకులు పాల్గొన్నారు. మండల స్థాయి అధికారులు అందరూ ప్రతీ లేఔట్ సందర్శించి నక్కపల్లి మండలం లోని ఉన్న ఆర్ ఎల్, ఆర్ సి ఇండ్లను 31 అక్టోబర్ 2024 లోపు పూర్తి చేయాలి మరియు బేస్మెంట్ ఉన్న ఇల్లు 31 మార్చ్ 2025 లోపు ఇల్లు నిర్మాణం పూర్తి చేయాలి, ఇన్ టైంలో పూర్తి చేసిన ఇల్లుకు వెంట వెంటనే పేమెంట్లు రిలీజ్ చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయడమైనద అని తెలిపారు.31 మార్చ్ 2025 నాటికి ఇండ్ల నిర్మాణం పూర్తి చేయలేని వారికి కేంద్ర ప్రభుత్వం వారు ఎటువంటి నిధులను మంజూరు చేయడం జరగదని తెలియజేసారు.

# ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా బోడపాటి పాదయాత్ర

నక్కపల్లి 28 (మనం న్యూస్):– రాష్ట్ర డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చేస్తున్న ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుతెలుపుతూ జనసేన రాష్ట్ర కార్యదర్శి,ఏపీ సివిల్ సప్లై డైరెక్టర్ బోడపాటి శివదత్ ఉపమాక వెంకటేశ్వర స్వామి ఆలయానికి 20 కిలోమీటర్ల పాదయాత్రకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గం ఉద్దండపురం స్థానిక నూకాలమ్మ గుడి వద్దవిలేకరుల తో మాట్లాడుతూ నక్కపల్లి ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయం వరకూ 20 కిలోమీటర్లు వరకు జరుగుతుంది అని ఈ పాదయాత్ర కు ప్రజలు, జన సైనికులు మద్దతుతో విజయవంతం గ పాదయాత్ర సాగుతుంది అని అన్నారు. ఈ పాదయాత్రలో సంఘీభావం గా నక్కపల్లి మండల ముఖ్య నాయకులు, జన సైనికులు గోవిందా నామ స్మరణ తో పాల్గొన్నారు.




# శరభవరం పంచాయతీలో మన ఇల్లు మన గౌరవం గ్రామసభ




దేవీపట్నం సెప్టెంబర్ 28 (మనం న్యూస్): అల్లూరి జిల్లా రంపచోడవరం నియోజవర్గం దేవీపట్నం తూర్పు ఉదయం విలేకరి, దేవీపట్నం మండలం శరభవరం పంచాయతీలో ఈరోజు 11 గంటలకు మన ఇల్లు మన గౌరవం అనే కార్యక్రమాన్ని మండల పరిధిలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ గా ఈ.ఈ శ్రీనివాస్ రావు హాజరయ్యారు, పీఎం వై గ్రామీణంలో భాగంగా వివిధ దశల్లో ఉన్న ఇళ్లను గడువు లోగా పూర్తి చేయాలని శ్రీనివాసరావు తెలియజేశారు తద్వారా దేవీపట్నం మండలాన్ని ఒక మోడల్ గా తీసుకువచ్చని తెలియజేశారు , గృహ నిర్మాణ సంస్థ ఈ ఈ ఏ. రవికుమార్ మాట్లాడుతూ 2016- 17, నుంచి 2021-22 సంవత్సరం వరకు మంజూరైన గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని మార్చినాటికల్లా పూర్తి చేయవలసి ఉందని తెలియజేశారు,

ఎంపీడీవో రత్నకుమారి మాట్లాడుతూ నిర్దిష్ట గృహాలను సకాలంలో పూర్తి చేయాలని, ఎన్ఆర్జిసి నుంచి, డ్వాక్రాల నుంచి రావలసిన నిధులు సత్వరం అందేలా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు, ఏఈ హౌసింగ్ వి.రాజు మాట్లాడుతూ మార్చి నాటికల్లా వివిధ దశలో ఉన్న ఇళ్లను పూర్తి చేయాలని వివిధ దశల్లో ఉన్న ఇళ్ల జాబితాను సభలో లబ్ధిదారులకు తెలియపరిచారు, నిలిచిపోయిన గృహాలు వాటికి సంబంధించిన బిల్లులు ఈరోజు ముఖ్యమంత్రి గారు చెల్లిస్తున్నారని ప్రతి ఒక్క గృహాన్ని లబ్ధిదారుల జియో ట్యాగ్ చేస్తామని తద్వారా గతంలో నిలిచిపోయిన బిల్లులుచెల్లిస్తామని తెలియపరిచారు, దేవిపట్నం మండలం తెలుగుదేశం పార్టీ మరి సెట్ల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వంద రోజులు తెలుగుదేశం ప్రభుత్వం యొక్క పనితీరును ముఖ్యమంత్రివర్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు, ఎమ్మెల్యే శిరీష దేవి,ఆదేశాలతో ఈ గ్రామ సభ నిర్వహిస్తున్నామని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఏపీవో వి లక్ష్మణ్ గిరిజనులందరూహార్టికల్చర్ గురించి%జూ% తెలుసుకుని తమ పొలాల్లో మొక్కలు నాటాలని సూచించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వ కార్యదర్శి గొల్ల చంటిబాబు, రాష్ట్ర రైతు కార్యదర్శి మాగాపు బాబురావు, ముంద్రు మధుసూదన్ రావు, గ్రామ సర్పంచ్ కొమరం శ్రీను మాజీ ఎంపీటీసీ మడకన్ శ్రీనివాస్ దొర, మాజీ సర్పంచ్ తుర్రం పెంటన్నదొర,మాజీ ప్రచార కార్యదర్శి జొన్నల నాని,జొన్నల శ్రీనివాసు, చిన్న కాసు, పాతాళ పండు,పుట్టపల్లి మల్లేష్, బిజెపి మండల అధ్యక్షులు రామన్న దొర, జనసేన నాయకులు, మహిళలు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# అధికారులను నిలదీసిన హౌసింగ్ లబ్ధిదారులు



కే. కోటపాడు సెప్టెంబర్ 28 (మనం న్యూస్):– మండలం లోని కొరువాడ గ్రామం వైయస్సార్ జగనన్న కాలనీలో శనివారం హౌసింగ్ లబ్ధిదారులతోఅవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు మండల ప్రత్యేక అధికారి ఇ.నాగలక్ష్మి, డిప్యూటీ తాసిల్దార్ రమేష్,హౌసింగ్ ఏఈ అధికారులు పాల్గొన్నారు.వైయస్సార్ జగనన్న కాలనీలో 27 మంది లబ్ధిదారులు బేస్మెంట్ లేవెల్ లో ఇళ్ల నిర్మాణం చేపట్టారని , నాలుగిల్లు నేటికీ ఎటువంటి పనులు చేపట్టలేదని వీటిని మార్చి నెల ఆఖరులోగా పూర్తి చేయకపోతే హౌసింగ్ స్కీమ్ రద్దయిపోతుందని చెప్పడంతో లబ్ధిదారులందరూ అధికారులతో గొడవ పడ్డారు.అగనంపూడి ఇసుక రీచ్ నుండి ఇసుక తీసుకురావాలంటే పదివేల రూపాయలు ఖర్చు అవుతుంది, బ్లాక్ లో కొనుక్కుంటే 4000 రూపాయలు ఖర్చు అవుతుంది అని లబ్ధిదారులు వారికి తెలియజేశారు. ప్రభుత్వం ఫ్రీగా ఇసుక ఇస్తామని చెప్పి నేటికీ ఇసుక సరఫరా చేయకుండా ఇల్లులు ఎలా నిర్మాణం చేయగలమని అన్నారు.ఒక దశ లో మండల ప్రత్యేక అధికారి నాగలక్ష్మి ని నిలదీయడం జరిగింది.ఈ విషయం తక్షణమే ఎమ్మెల్యే తో,కలెక్టర్ తో మాట్లాడి ఇసుక అందుబాటులో తెచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు.ఎప్పుడు ఇస్తారో ఖచ్చితంగా సమాధానం చెప్పాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కే గోవిందరావు డిమాండ్ చేయడంతో అధికారులు బిక్కమొఖం వేసుకొని వెనక దిరిగారు. మరోవైపు కుటుంబాలకి పట్టా ఇచ్చిన భూమిలో విద్యుత్ ఎల్టి లైన్ ఉండడం వల్ల ఇల్లు నిర్మాణం పనులు ప్రారంభంచలేదని, గతంలో అనేక మంది అధికారులుకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు.గత ప్రభుత్వం మండలంలో తొమ్మిది పంచాయతీలకు కలిపి కొరువాడ రెవిన్యూ పరిధిలో జగనన్న కాలనీ ఇచ్చారు. ప్రస్తుత ప్రభుత్వం కొరువాడ గ్రామస్తులకు పట్టాలవ్వాలని ఇతర గ్రామాల వారు వస్తే అడ్డుకుంటామని స్పెషల్ ఆఫీసర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమానికి 8 గ్రామాల నుండి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో కూడా త్రాగు నీటికి కటకట

## గెడ్డల్లో నీరు తాగి అనారోగ్యం పాలు
## కన్నెత్తి చూడని అధికారులు, ప్రజాప్రతినిధులు



ముంచంగిపుట్టు సెప్టెంబర్ 28 (మనం న్యూస్) : మండలంలోని మారుమూల బూసిపుట్టు పంచాయతీ దొరగూడ గ్రామ ప్రజలు త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహిళలు త్రాగునీటి సేకరణలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ బండరాల సందుల్లో తాగు నీటిని సేకరించి ఆ నీటిని త్రాగునీరుగా వినియోగించి అనారోగ్య బారిన పడుతున్నామని గ్రామ మహిళలు కొర్ర బిస్సు, వంతల కేశ్రీ,వంతల డోమిని, పాంగి కొమల లు ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ.. గ్రామంలో 64 కుటుంబాలకుగాను సుమారు 200 మంది జనాభా కలిగి ఏళ్ల తరబడిగా జీవిస్తున్నామని, ఎన్నో ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ రాజకీయ నాయకులు ఎన్నికల్లో ఓట్లు కోసమే గ్రామాల్లో వస్తారే తప్ప త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం పట్టించుకునే నాయకుడు గాని అధికారి గాని లేకపోవడం విచారకరమని వారు అన్నారు. త్రాగునీరు వనరులు గ్రామంలో లేకపోవడంతో వర్షాకాలంలో ఎండాకాలంలో త్రాగునీటి సేకరణకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు తెలియజేశారు.



వర్షాకాలంలో పారె గేడ్డల బురద నీరుని త్రాగునీరుగా వినియోగిస్తున్నామని వేసవికాలంలో నీటి సేకరణ తీవ్ర కష్టంగా మారుతుందని మహిళలు విచారం వ్యక్తం చేశారు. వర్షాకాలం అయినప్పటికీ త్రాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వారు అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం, సంబంధించిన అధికారులు స్పందించి దొరగూడ గ్రామంలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పి భాస్కరరావు వి గణపతి కే ధనుర్జాయ్ లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా ప్రారంభమైన రైతు మేళా

## గ్రామీణ రైతులు పండించిన తమ పంటలను రైతు మేళా లో ప్రదర్శన, విక్రయం



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం బ్యూరో): నకాపల్లి పట్టణంలోని స్థానిక వివి రమణ రైతు భారతి కళామందిర్ లో శనివారం అత్యంత ఉత్సాహంగా భారతీయ కిసాన్ సంగ్ ప్రధాన కార్యదర్శి జలగం కుమారస్వామి రైతు మేళా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఫ్పిఓ, ఎఫ్ పీ సీ లు ఏర్పాటు చేసిన స్టాల్స్ లో తమ ఉత్పత్తులను ప్రదర్శించి అమ్మకానికి పెట్టారు, దీనితో పలువురు సందర్శకులు స్టాల్స్ ను సందర్శించి నాణ్యమైన ఉత్పత్తులను ఈ మేళాలో కొనుగోలు చేశారు, ఈ సందర్భంగా కుమార్ స్వామి మాట్లాడుతూ అనకాపల్లి పట్టణంలో రెండు రోజులు జరిగే ఈ రైతులు మేళాకు ప్రతి ఒక్కరు వచ్చి రైతులు ఉత్పత్తులను కొనుగోలు చేసి రైతులను ప్రోత్సహించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇటువంటి రైతు మేళాల ద్వారా అందరికీ నాణ్యమైన ఉత్పత్తులు అందుబాటులోకి ఉండడమే కాకుండా దళారీలు లేకుండా నేరుగా రైతులకే గిట్టుబాటు ధర కలుగుతుందని అన్నారు. నేరుగా వినియోగదారులకు విక్రయి%శీ%వారు. ఈ మేళాలో విశాఖపట్నం నుంచి ఒక సంఘం, విజయనగరం నుంచి నాలుగు సంఘాలు, శ్రీకాకుళం నుంచి రెండు సంఘాలు, తూర్పుగోదావరి నుంచి ఒక సంఘం, అనకాపల్లి ఒక సంఘం లకు చెందిన 8 రైతు ఉత్పత్తిదారుల సంఘాలు పాల్గొన్నాయి. అదేవిధంగా ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం చైర్మన్ బీ వీ శ్రీరామ్ మూర్తి, సీనియర్ సైంటిస్ట్ కె. శైలజ, విశాఖపట్నం మిద్ది తోటల సంఘం అధ్యక్షులైన దాట్ల సుబ్రమణ్యం వర్మ, అగ్రికల్చర్ సైంటిస్ట్ కే. అశోక్ కుమార్, భారతీయ విద్యా కేంద్రం అధ్యక్షులు రాపర్తి సత్యనారాయణ, మండల శ్రీనివాస్ బి వి కే జోనల్ మేనేజర్ పాల్గొన్నారు.



## పౌష్టికాహార వారోత్సవాల్లో సామూహిక శ్రీమంతం వేడుకలు

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి):- అనకాపల్లి ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, పీలా అర్బన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ చైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆదేశాలు మేరకు,తాళ్లపాలెం గ్రామంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆధ్వర్యంలో పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా సామూహిక శ్రీమంతం వేడుకలు నిర్వహించారు. కార్యక్రమం లో కశింకోట మండల పార్టీ అధ్యక్షులు కాయల మురళీధర్, గొంతిన శ్రీను, రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి, , జనసేన మండల అధ్యక్షులు బుద్ధిరెడ్డి చిన్న, కర్రి సత్యనారాయణ, ఉగ్గిన రమణ మూర్తి, నిమ్మదల సన్యాసినాయుడు, ఉల్లింగల రమేష్ పార్టీ అధ్యక్షులు, గల్లా రాజు జిల్లా యువమోర్చ నాయకులు, కర్రి గోవింద, జనసేన నాయకులు , అనగన్వాడీ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైద్య కాంట్రాక్ట్ కార్మికులు సమ్మె వాయిదా



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): అనకాపల్లి జిల్లాలో ఎన్టీఆర్ జిల్లా ఆసుపత్రి, ఏరియా మరియు సామాజిక 8 ప్రభుత్వ ఆసుపత్రి లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూర్టీ, ఫెస్ట్ కంట్రోల్, సూపర్ వైజర్ కార్మికులు దశల వారి ఆందోళన లో ఈ నెల 30 నుంచి జరగవల్సిన సమ్మె అక్టోబర్ 5 వరకు సమ్మె వాయిదా .వేస్తున్నట్ల అప్పటి వరకు నల్ల బ్యాడ్జి తో నిరసనలు జరుగుతున్నట్లు ఆంధ్రప్రదేశ్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఉమ్మడి విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ తెలిపారు. శనివారం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూదోట ప్రకాష్ ఆధ్వర్యంలో డి సి హెచ్ శ్రీనివాస్ కార్యాలయం లో కార్మికులు, జిల్లా వ్యాప్తంగా కార్మిక సంఘం నాయకులు తో చర్చలు జరిగాయి. వచ్చే అక్టోబర్ నెల 5వ తేదీ సమయం కావాలని సంబందించిన కాంట్రాక్టర్లు, డి సి హెచ్ అధికారి కోరగా దానికి కార్మికులు కార్మిక సంఘం నాయకులు అంగీకారం తెలిపారు. ఈసందర్భంగా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రకాష్ మాట్లాడుతూ అక్టోబర్ 5 తేదీ లోగా కార్మికులు సమస్యలు పరిష్కారం కాకపోతే 6 తర్వాత జిల్లా వ్యాప్తంగా సమ్మె తప్పదు అని తెలిపారు. ఈ కార్యక్రమం లో సంతోష్, వర ప్రసాద్, చంద్ర కళ, పార్వతి, యర్రాని, ఈశ్వర్, అరుణ, నూక రత్నం, అదవి రాజు, కిరణ్ తో పాటు జిల్లా వ్యాప్తంగా వివిధ ఆసుపత్రి కార్మికులు పాల్గొన్నారు.



## ఆర్కె బీచ్‌లో పర్యాటకులను రక్షించిన లైఫ్ గార్డులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 28 మనం న్యూస్: విశాఖపట్నం ఆర్కే బీచ్ లో మునిగిపోతున్న ఇద్దరు పర్యాటకులను జీవీఎంసీ లైఫ్ గార్డులు రక్షించారని జీవీఎంసీ అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఐదుగురు స్నేహితులు శనివారం నగరంలో ఆర్కే బీచ్ లో సరదాగా గడిపేందుకు వచ్చారని, వారిలో ఇద్దరు స్నేహితులు పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన సోమ్మూరి రంగారావు (21 సం.), చిత్తూరు జిల్లాకు చెందిన కొంపిలి చైతన్య (21సం.) రిప్ కరెంటు లో పడి బీచ్ లోపలికి వెళ్ళిపోతూ మునిగిపోతున్న వారిని నగరంలో బీచ్ ప్రాంతాల్లో నిత్యం నిఘాలో ఉంటున్న జీవీఎంసీ లైఫ్ గార్డ్స్ ఎం.ధనరాజు ,ఎం.నవీన్ లు గమనించి వారిని రక్షించి బయటకి తీసుకువచ్చి మిగిలిన స్నేహితులకు అప్పగించగా పోలీసులు వారికి కౌన్సిలింగ్ ఇచ్చి పంపించడం జరిగినదని అదనపు కమిషనర్ తెలిపారు.

విశాఖ నగరానికి విచ్చేస్తున్న సందర్శకులు, పర్యాటకులు, విహార యాత్రికులు, నగర ప్రజలు విశాఖ సముద్రతీరాలను, అందాలను తిలకిస్తూ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఆస్వాదించాలన్నారు, అంతే కాకుండా సముద్రంలో స్నానాలకు వెళ్లి ప్రమాదాలకు గురికాకూడదని , సముద్ర తీరాలలో జీవీఎంసీ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసినప్పటికీ సందర్శకులు బీచ్ లలో స్నానానికి దిగి లోతట్టు ప్రాంతాలకు వెళ్లి ప్రమాదాలకు గురవుతున్నారని, ఎవరూ కూడా సముద్ర తీర ప్రాంతం వెంబడి బీచ్ లలో స్నానాలకు వెళ్ళి తమ ప్రాణాలకు అపాయం కలిగించుకోరాదని అదనపు కమిషనర్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

## మాజీ ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడును శాలువాతో సత్కరించిన కరణం ధర్మశ్రీ



చోడవరం సెప్టెంబర్ 28(మనం న్యూస్ ):- వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులుగా నియామకం కాబడిన తర్వాత తొలిసారిగా చోడవరం విచ్చేసిన బూడి ముత్యాల నాయుడు ని చోడవరం మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ తన క్యాంపు కార్యాలయంలో సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భం పురస్కరించుకొని ధర్మశ్రీ మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ముత్యాల నాయుడు నేతృత్వంలో పూర్తిస్థాయిలో బలపర చగలరని తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు అందరూ పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం

గోలగొండ సెప్టెంబర్ 28 మనం న్యూస్:- పాత మల్లపేట పంచాయతీలో సర్పంచ్ గెద్దం ఆదిలక్ష్మిఆనంద్ ఆధ్వర్యంలో మన ఇల్లు మన గౌరవం కార్యక్రమం గురించి వివరించి మార్చి 2025 కల్లా ఇప్పుడు శాంక్షన్ లో ఉన్న ఇల్లులు మొదలుపెట్టి పూర్తి చేయలని చెప్పి గత వైయస్సార్ ప్రభుత్వం లా మేము హౌసింగ్ లబ్ధిదారునికి ఇబ్బంది పెట్టమని ఇల్లు కట్టుకున్న లబ్ధిదారులు అందరికీ కూడా పూర్తిస్థాయిలో బిల్లు అందిస్తామని చెప్పి ఆమె భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గెద్దం నానాజీ,పంచాయతీ సెక్రెటరీ రవణమ్మ, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కామేష్ మరియు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



# సామాన్యులకు బిగ్ షాక్.. భారీగా పెరిగిన ధరలు

**ప్రభుత్వం పెరిగిన ధరలును నియంత్రించాలి**
**విలవిల్లాడుతున్న మధ్యతరగతి ప్రజలు**
**సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేలాగా అధికారులు చర్యలు తీసుకోవాలి**
**దోపిడీ దారులు, దళారీలను, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలి**
**సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఆవేదన**



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): మాన్యులకు మరోసారి బిగ్ షాక్ తగిలింది. దసరా పండుగకు ముందు నిత్యావసరాల ధరలు ఒక్కసారిగా ఆకాశాన్నంటాయి. దీనితో మధ్యతరగతి ప్రజలు ఒక్కసారి గా పెరిగిన నిత్యావసర ధరలు కు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. ఏమి కొనాలన్న తినాలన్న సామాన్యులకు చుక్కలు కనబడుతున్నాయి. నూనె ధరలు లీటర్‌పై రూ.20-45 వరకు, వెల్లుల్లి కిలో రూ.300 నుంచి రూ.360, అల్లం కిలో రూ.100 నుంచి రూ.150, ఎండుమిర్చి రూ.200 నుంచి రూ.240, పెసరపప్పు రూ.150, మినపప్పు రూ.135, కందిపప్పు రూ.150 నుంచి 175కు పెరిగాయి. ఉల్లి ధరలూ కేజీ రూ.60కి తగ్గడం లేదు. నిత్యావసరాల ధరలు భారీగా పెరడంతో సామాన్యులు విలవిల్లాడుతున్నారు. ఎందుకు ఒకేసారి అమంతంగా నిత్యావసరాలకు రెక్కలు వచ్చి ధరలు ఆకాశానికి అంటూ తున్నాయో అర్థం కాక ప్రజలు తలలు పట్టుకుంటున్నారు. ఒక్కసారి గా పెరిగిన ధరలు తో ప్రజలు ఉలిక్కి పడుతున్నారు. ఎక్కడ పది మంది మహిళలు, పురుషులు కలసిన పండగ ముందు పెరిగిన ధరలు తో ఏమి పండగ చేసుకుంటామని చర్చించుకుంటున్నారు. ప్రభుత్వం పెరిగిన ధరలు ను తగ్గించేలా నియంత్రి%శీ%చాలని దోపిడీ దారులు, దళారీలను, బ్లాక్ మార్కెట్ ను అరికట్టాలని, సామాన్యులకు ధరలు అందుబాటులో ఉండేలాగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక అనకాపల్లి పట్టణ ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# డిమాండ్స్ డే, చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**సిఐటియు మండల కార్యదర్శి కె శంకర్రావు**

ముంచంగి పుట్టు సెప్టెంబర్ 28 (మనం న్యూస్) : ఈనెల 30న డిమాండ్స్ డే సందర్భంగా చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి కే శంకర్రావు ఆధ్వర్యంలో శనివారం కరపత్రాలు పంపిణీ చేసి ముంచంగిపుట్టు మండల కేంద్రంలో గల విద్యుత్ సబ్ స్టేషన్ లో, ఎలక్ట్రికల్ కార్మికులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు మండల కార్యదర్శి శంకర్రావు



మాట్లాడుతూ.. శాశ్వత స్వభావలో పనిచేసే కార్మికులందరికీ పర్మినెంట్ చేయాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, చట్ట ప్రకారం ఇవ్వాల్సిన పిఎఫ్,ఈ ఎస్ ఐ బోనస్ సెలవులు గ్రేట్యుటీ రిటైర్మెంట్ బెనిఫిట్స్ వగైరా హక్కులని తప్పక అమలు చేయాలని అన్నారు. ప్రతినెల ఒకటో తారీఖున వేతనం ఇచ్చి కలెక్టరేట్ గెజిటెడ్ ప్రకారం వేతనం చెల్లించాలని అన్నారు.మృతి చెందిన కార్మికుల కుటుంబంలో ఒకరికి ఉద్యోగం, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి, సిఐటియు మండల కమిటీ సభ్యుడు ఎం ఎం శ్రీను తో పాటు ఎలక్ట్రికల్ కార్మికులు, ఎస్ సాధురం, సిహెచ్ బాలన్న, సిద్దేశ్వర రావు, గోపాలు, తదితరులు పాల్గొన్నారు.



# దివిస్ ఆర్థిక సాయంతో పుష్కర ఘాట్ ప్రారంభం

తగరపువలస, సెప్టెంబర్ 28, మనం న్యూస్: మండలం లోని చిప్పాడ గ్రామం లో ఉన్న దివిస్ లేబొరేటరి తమ సిఎస్ఆర్ నిధులు రూ.12,85,626 లు వెచ్చించి మరమ్మతులు చేయించిన టి నగర్ పాలెం గ్రామం లోని పుష్కర ఘాట్ ను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఎస్ఆర్ మేనేజర్ సురేష్ కుమార్ మాట్లాడుతూ గతంలో నిర్మించిన ఘాట్ మరమ్మతులకు గురి కాగా మెట్లు, గోడ మరమ్మత్తులు, రంగులు, లైట్లు, రైలింగ్ తదితర పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. కార్తీక మాసం, పండుగ పర్వదినాల్లో పుణ్య స్నానాలు ఆచరించే భక్తులకు సౌకర్యంగా ఘాట్ నిర్మాణం జరిగిందని గ్రామ సర్పంచ్ పొట్నూరు ఛాయా గౌతమి చంద్రశేఖర్ అన్నారు. ఈ కార్యక్రమం లో దివిస్ ప్రతినిధులు శేఖర్ బాబు, శ్రీనివాస్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి,వడ్డీ నుండి విముక్తి పొందండి

మధురవాడ సెప్టెంబరు 29మనం న్యూస్: మధురవాడ జివిఎంసి జోన్ టూ పరిధిలో ఉన్న ఆస్తి పన్ను బకాయిని ఈ నెల 30వ తేదీలోపు చెల్లించి అధిక వడ్డీ బారిన పడొద్దని జోన్ టూ జోనల్ కమిషనర్ పొందూరు సింహాచలం తెలిపారు.ఈ నెల 30వ తేదికి మొదటి వాయిదా చెల్లించు కాలము ముగియనున్నదని అక్టోబర్ ఒకటో తేది నుండి వడ్డీతో సహా చెల్లించవలసి ఉంటుందన్నారు.కనుక ఆస్తి పన్ను బకాయిదారులందరు సకాలంలో ఈ నెల 30వ తేదీలోపు ఆస్తి పన్ను బకాయి చెల్లించి అదనపు వడ్డీ నుండి మినహాయింపు పొంది మహా అభివృద్ధికి తోడ్పాడగలరు అని ఆయన కోరారు.

# ప్రశస్త యాప్ పై అవగాహన



నక్కపల్లి సెప్టెంబర్ 28 (మనం న్యూస్):- మండలంలోని గొడిచర్ల ఉన్నత పాఠశాలతో పాటు మండలంలో ప్రాథమిక, ప్రాథమికొనత,ఉన్నత పాఠశాల విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఎటువంటి లోపాలు ఉన్నాయో తెలుసుకోవడం కొరకు ఎన్సీఈఆర్టీ రూపొందించిన ప్రశస్త్ యాప్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయులతో పాటు మండలంలో ఉపాధ్యాయులు అందరూ రిజిస్టర్ అయ్యి విద్యార్థులకు స్క్రీనింగ్ చేయడం జరిగింది. ఈ మేరకు ఎంఈఓ 2 వేమగిరి నూకరాజు గారు గోడిచర్ల ఉన్నత పాఠశాల ప్రత్యేక ఉపాధ్యాయురాలు షేక్ యాస్మీన్ , దేవవరం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులందరూ యాప్ డౌన్లోడ్ చేసి విద్యార్థులు యాడ్ చేసుకుని స్క్రీనింగ్ చేయడం జరిగింది.

# మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్






అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం బ్యూరో):- శనివారం ఉదయం అనకాపల్లి జిల్లా లో అనకాపల్లి మండల%శీ%, మారేడుపూడి లేఅవుట్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మన ఇల్లు మన గౌరవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ పాల్గొనడం జరిగింది.జిల్లా కలెక్టర్ అక్కడికి వచ్చిన లబ్ధిదారులకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు.లబ్ధిదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. నీరు, వీధిలైట్లు లేకపోవడంతో ఇబ్బందులు పడుతునట్లు తెలిపారు. విద్యుత్ మోటారు పనిచేయకపోవడం వలన నిరు అందడం లేదని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకుని వచ్చారు. పైన తెలిపిన కారణాల దృష్ట్యా తాము ఇల్లు కొట్టుకోలేకపోతున్నం అని తెలిపారు. సమస్యలను పరిష్కరిస్తే ఇళ్ల నిర్మాస్తామని తెలిపారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు సమస్యలను ఒక వారం లో పరిష్కరించమని ఆదేశించారు. లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాస్‌రావు, రెవెన్యూ డివిజన్ అధికారి చిన్నికృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కొత్తూరు పంచాయితీ లో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం





అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): మండలంలోని కొత్తూరు పంచాయితీ లో , సర్పంచ్ సప్పారపు లక్ష్మి ప్రసన్న వరాహలు బాబు, పంచాయతీ ఈఓ సుభాష్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛత హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో భాగంగా ముత్రాసు కాలనీ పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అలాగే రూరల్ పోలీస్ స్టేషన్ సమీపంలో గల శారదనది ప్లే ఓవర్ బ్రిడ్జి పై కొత్తూరు పంచాయతీ పాలక వర్గం పాల్గొని బ్రిడ్జి పై నిల్వ ఉండిపోయిన వర్షపు నీరు ను తొలగించి శుభ్రపరిచారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సప్పారపు లక్ష్మి ప్రసన్న వరాహలు బాబు, పంచాయతీ ఈఓ సుభాష్, వార్డు మెంబర్లు పందల శ్రీనివాస రావు, తాడి చక్రవర్తి, మోసురి నర్సింగరావు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు ని కలిసిన అనకాపల్లి టిడిపి మీడియా కోఆర్డినేటర్ ఎస్. భానుచందర్



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): అమరావతి సచివాలయంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు సీఎం ఛాంబర్ లో ఆంధ్రప్రదేశ్ అర్బన్ డెవలప్మెంట్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజవర్గం ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ తెలుగుదేశం పార్టీ బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర కన్వీనర్ మళ్ళ సురేంద్ర సమక్షంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ని అనకాపల్లి టీడీపీ మీడియా కో- ఆర్డినేటర్ ఎస్. భానుచందర్ (అఖి) మర్యాదపూర్వకంగా కలుసుకోవడం జరిగింది.

# చెరకు రైతుల సమస్యల పరిష్కారానికి కృషి



## వచ్చే సీజన్లో చెరకు మద్దతు ధర రూ.3,151

## జిల్లా కలెక్టర్ మరియు ఫ్యాక్టరీ పర్సన్ ఇన్చార్జి విజయ క్రిష్ణన్

అనకాపల్లి సెప్టెంబర్ 28 (మనం బ్యూరో ):– శనివారం మధ్యాహ్నం చోడవరంలో జరిగిన కో ఆపరేటివ్ సహకార చక్కెర కర్మాగారం మహాజనసభ లో చోడవరం శాసన సభ్యులు కె.ఎస్.ఎన్.రాజు తో కలిసి పాల్గొన్న జిల్లా కలెక్టర్ మరియు షుగర్ ఫ్యాక్టరీ పర్సన్ ఇన్చార్జ్ విజయ క్రిష్ణన్. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన ఈ మహాజనసభ లో చెరుకు రైతుల బకాయిలు, కార్మికుల జీతాలు, క్రషింగ్ సీజన్ లో చేపట్టవలసిన పలు అంశాలపై చర్చించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ స్థానిక ప్రజా ప్రతినిధులు, చెరకు రైతుల నుండి వచ్చిన సూచనలు సలహాలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. త్వరలోనే ఆల్ పార్టీ మీటింగ్ పెట్టి చర్చించి సమస్యలు పరిష్కరిస్తామన్నారు. వచ్చే సీజన్ కు చెరుకు మద్దతు ధర టన్నుకు 3,151 చెల్లిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్, టిడిపి జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు, మాజీ శాసనసభ్యులు కరణం ధర్మశ్రీ, మాజీ డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు,జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ పి.వీ.ఎస్ .ఎన్. రాజు,సి డి సి చైర్మన్ సుంకర శ్రీనివాసరావు, ఆర్డీవో చిన్నికృష్ణ, ఫ్యాక్టరీ ఎండి సన్యాసినాయుడు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, అధికారులు , చెరకు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# కూలిపోయిన గృహస్తులు రాము కుటుంబాన్ని, పరామర్శించిన కూటమి నాయకులు

## మనం దినపత్రిక వార్త తో స్పందన, నాయకులు భరోసా...



అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి):– మండలంలో తుమ్మపాల ఇందిరానగర్ కాలనీలో ఇటీవల గత కొన్ని రోజులు గా కురుస్తున్న భారీ వర్షాలకు బంగారి రాము అనే కుటుంబ%శీ% పాత పెంకిటివిల్లు కూలిపోవడం జరిగింది. హఠత్తు గా జరిగిన ఈ సంఘటన తో ఆ కుటుంబ%శీ% ఇల్లు అంతా ద్వాంసమై నిరాశ్రాయులు గా మిగిలారు. ప్రభుత్వం నష్టపోయిన తమని ఆదుకోవాలని విజ్ఞప్తి చేయగా ఈ వార్త ను మనం దినపత్రిక లో వెలువడడం తో సమస్యని కూటమి నాయకులకు తెలియజేయగా వెంటనే వారు స్పందించి గృహాన్ని వెళ్లి చూసి స్థానిక అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ దృష్టిలో తీసుకెళ్లడం జరుగుతుందని తమకు న్యాయ%శీ% చేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల నాయకులు చదరం నాగేశ్వరరావు, సర్పంచ్ తట్టా పెంటయ్య నాయుడు, మాజీ సర్పంచ్ కర్రి బాబి, మండల జనసేన నాయకులు గంగుపాము జగదీష్, తుమ్మపాల జనసేన పార్టీ నాయకులు పీలా విశ్వేశ్వరరావు, కొణతాల రమణ బాబు, కోన దుర్గా, కోన అప్పారావు, ముత్యాల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.



# గాయత్రి నగర్‌లో దుర్గాదేవి ముహూర్తపు రాట

## ముఖ్య అతిథిగా పాల్గొన్న గరే గురునాథ్

## అక్టోబర్ 3నుండి12వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు.

మధురవాడ సెప్టెంబరు 29మనం న్యూస్: జీవీఎంసీ 6వ వార్డు పరిధి గాయత్రి నగర్ సమీపంలో శనివారం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ముహూర్తపు రాట ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా కెవిఆర్ క్యాటరింగ్ అధినేత టిడిపి విశాఖ పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు గరే గురునాథ్ పాల్గొని అయన చేతుల మీదుగా పూజ కార్యక్రమం ప్రారంభించారు. శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలతో కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం భక్తులకు తీర్థ, ప్రసాదాలిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ప్రతీ ఏటా దుర్గాదేవి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తూ వచ్చామని,అదేవిధంగా ఈఏడాది కూడా దసరా ఉత్సవాలు అక్టోబర్ 3నుండి12వరకు శరన్నవరాత్రి మహోత్సవాలు నిర్వహించడానికి అన్నీ ఏర్పాట్లు చేస్తున్నట్టు పేర్కొన్నారు.కావున ఈ వేడుకల్లో భక్తులందరు పాల్గొని ఆ దుర్గమ్మ కృపకు పాత్రులు కాగలరనికోరారు.ఈ కార్యక్రమంలో ఆరోవార్డు బిసిసెల్ అధ్యక్షులు రెడ్డి సత్యనారాయణ కుప్పక రామకృష్ణ కొల్లి బాబ్జి కొరగంజి సూరిబాబు అబ్దుల్ భాష గాయిత్రి నగర్ కొలనీ సభ్యులు రమేష్. వెంకటేష్ రమణ అప్పన్న బుచ్చిబాబు రాము హరి ప్రసాదు వాసు సూరిబాబు దిలీప్ భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# 35 అడుగులు వినాయకుని దర్శించుకున్న ఎం.వి.ఆర్

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): అనకాపల్లి పట్టణంలోని ఎంతో ప్రతిష్టాత్మకంగా మొట్ట మొదటిసారిగా ఐ కెన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 35 అడుగుల వినాయకుడు విగ్రహాన్ని ప్రముఖ వ్యాపారవేత్త ముత్యాల వెంకటేశ్వరరావు దర్శించుకున్నారు. కమిటీ ప్రతినిధులు ఎంవిఆర్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. వినాయకుడి మండపం ఆవరణలో కమిటీ సభ్యులు ఎంవిఆర్ కి చిరు సత్కారం చేసి జ్ఞాపకం అందజేశారు. కార్యక్రమంలో ఎంవిఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీవారి లడ్డు పై అబద్ధపు ప్రచారం చేసిన చంద్రబాబు కి మంచి బుద్ధి ప్రసాదించు స్వామి

అనకాపల్లి, సెప్టెంబర్ 28 (మనం ప్రతినిధి): ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు నాయుడు తిరుమలను, తిరుమల లడ్డూను, వెంకటేశ్వర స్వామి విశిష్టతను అపవిత్రం చేసినందుకు గానూ మాజీ ముఖ్య మంత్రి వైస్సార్సీపీ అధ్యక్షులు వై.యస్. జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం గాంధీనగర్ 2 వ వీధిలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి శ్రీవారి లడ్డు విషయంలో అబద్ధపు ప్రచారంతో మహా ప్రచారం చేసిన చంద్రబాబుకి, కూటమి ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించమని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, గ్రామ సర్పంచులు, ఎంపీటీసీలు, వార్డు ఇంచార్జ్ లు, కార్యకర్తలు, వైఎస్ఆర్సిపి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

